TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 52 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . శుక్రవారం 09 జనవరి 2026 వెల 4:00



# హైదరాబాద్‌లో కల్తీ మద్యం ముఠా అరెస్ట్.



**హైదరాబాద్, జనవరి 08 (నిజాయితి) :** హైదరాబాద్‌లో ఖరీదైన బ్రాండెడ్ మద్యం సీసాల్లో కల్తీ మద్యం నింపి సగం ధరకే విక్రయిస్తున్న ముఠాను గురువారం ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, రూ.8 లక్షల విలువైన 139 మద్యం బాటిళ్లు, 136 ఖాళీ సీసాలు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి ఫ్లైఓవర్ సమీపంలో వాహన తనిఖీల్లో ఇద్దరు పట్టుబడటంతో ఈ దందా వెలుగులోకి వచ్చింది. ఖరీదైన మద్యం బాటిళ్లలోని అసలు మద్యాన్ని తీసి, కల్తీ మద్యాన్ని నింపి రూ.20 వేల బాటిల్‌ను రూ.10 వేలకే అమ్ముతున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు.నిందితులను శేరిలింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి విచారణ కొనసాగిస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి: సర్పంచ్ బిచ్చన్న



**కొల్లాపూర్, జనవరి 08 (నిజాయితి) :** చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో ఎస్ఎస్‌టి (సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్), ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ బొడ్రాయి వద్ద కళాజాత కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తీసుకుని ఆర్థిక భద్రత పొందాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, మోసపూరిత ప్రకటనలను నమ్మవద్దని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు, కళాకారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాగున్నారా.. అమ్మ...!

**- కాంగ్రెస్ మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు.**



**హైదరాబాద్, జనవరి 08 (నిజాయితి) :** ప్రధాన ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును గురువారం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నివాసంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, గిరిజన శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంటికి వచ్చిన ఆడబిడ్డలుగా భావించిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వారి సతీమణి శోభమ్మాలు , వారికి పసుపుకుంకుమలు పెట్టి, చీరలు, తాంబూలాలు అందజేస్తూ సంప్రదాయ అతిథి మర్యాదలతో సత్కరించారు.ఈ సందర్భంగా కేసీఆర్ "బాగున్నరా.. అమ్మ" అంటూ ఆత్మీయంగా పలకరించడంతో వాతావరణం మరింత సానుకూలంగా మారింది. రాజకీయ భేదాలను పక్కనపెట్టి కుటుంబ సభ్యుల్లా మంత్రులతో మాట్లాడిన కేసీఆర్, వారి ఆరోగ్యం, పనితీరును అడిగి తెలుసుకున్నారు.మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న మేడారం సమ్మక్కసారలమ్మ జాతర నేపథ్యంలో, జాతరను సందర్శించాలని కోరుతూ ప్రభుత్వం తరఫున కాంగ్రెస్ పార్టీలోని మంత్రులు కేసీఆర్‌ను ఆహ్వానించారు. రాష్ట్రంలో అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన ఈ మహోత్సవానికి రావాలని కోరగా, కేసీఆర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది

# గద్వాలలో శ్రీ కృష్ణ కాలచక్ర మహా యాగం కార్యక్రమాలు....

- **విశ్వశాంతి మహా యజ్ఞాన్నికి తన వంతు సహాయంగా స్వామి శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద కు 2,00,000/- రెండు లక్షల రూపాయలను అందించిన శ్రీ రాఘవేంద్ర జ్యువెలర్స్ అధినేత గట్టు ఈశ్వరయ్య**



**గద్వాల, జనవరి 8 (నిజాయితి) :** గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీ కృష్ణ కాలచక్ర మహా యాగం కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంలో భాగంగా... శ్రీ రాఘవేంద్ర జువెలర్స్ అధినేత గట్టు ఈశ్వరయ్యలి బుధవారం రోజు విశ్వశాంతి మహా యజ్ఞానికి తన వంతు సహాయం గా స్వామి లిశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపనంద గారికి 200000 రెండు లక్షల రూపాయలనులి ధర్మ కార్యానికి అందజేయడం జరిగిందో. ఈ సందర్భంగా లిశ్రీ రాఘవేంద్ర జ్యువెలర్స్ గట్టు ఈశ్వరయ్య దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు స్వామి వారి ఆశీస్సులు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము అని స్వామి వారు తెలిపారు....

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, బిజ్వారం సత్యారెడ్డి, నాగర్‌దొడ్డి విక్రంసింహా రెడ్డి, ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు

# ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు ఎదగాలి

**- సర్పంచులు కొమ్ము శేఖర్, జిల్లెల్ల శ్రీదేవి**

**-1,80700 చేప పిల్లల చెరువులలో విడుదల**





**తెల్కపల్లి, జనవరి 07 (నిజాయితి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని తెలకపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొమ్ము శేఖర్, దాసు పల్లి సర్పంచ్ జిల్లెల్ల శ్రీదేవి, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు లు అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 1,80,700 చేప పిల్లలను గురువారం మండలంలోని తెలకపల్లి పెద్ద చెరువు, దాస్ పల్లిలోని చెరువులలో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలకపల్లి పెద్ద చెరువులో 97,000 చేప పిల్లలను, దాస్ పల్లి చెరువులో 83,700 చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, నాగర్ కర్నూల్ జిల్లా డీ ఎఫ్ సి ఎస్ డైరెక్టర్ తెలకపల్లి మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు బొమ్మసాని సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్ ,నజీర్, ఫిషరీస్ ఫీల్డ్ మెన్ రాహుల్, మత్స్య పారిశ్రామిక సంఘం డైరెక్టర్లు శివ, శ్రీను, జంగం సత్యనారాయణ, రమేష్, ఆంజనేయులు, కళ్యాణ్, తిరుపతయ్య ,శివ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి కానిస్టేబుల్స్.



**పెద్దకొత్తపల్లి, జనవరి 08 (నిజాయితి) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆంజనేయులు (కానిస్టేబుల్) కుటుంబానికి 2,43,000 ఆర్థిక సాయం అందించిన జిల్లా పోలీసులు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆంజనేయులు (పిసి 1092).గత నెల 19 తేదీన అర్ధరాత్రి నేషనల్ హైవే 167 పైన ఆదిరాల గేటు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మరణించాడు.అంజనేయులు కుటుంబానికి 2,43,000 ఆర్థిక సహాయాన్ని జిల్లా పోలీసులు తరపున అతని తల్లి పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ప్రతి మూడు నెలలకు ఒకసారి 5000 ఇంట్రెస్ట్ వచ్చే విధంగా ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఆంజనేయులు కుటుంబానికి అండగా నిలిచిన తోటి కానిస్టేబుల్స్ ను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందించారు.ఆంజనేయులు (పిసి) వాళ్ల అమ్మ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మీ రాక కోసం ఇంట్లో కుటుంబం వేచి చూస్తుందని వారిని గుర్తుంచుకొని ఎల్లప్పుడు వాహనాన్ని జాగ్రత్తగా నడపాలని.మీరు లేని లోటు మీ కుటుంబానికి ఎవరు తీర్చలేరని, జిల్లాలో పనిచేసే ప్రతి పోలీసు లో తన కొడుకుని చూసుకుంటానని తెలిపారు.

# రాజకీయ అవగాహన కలిగిన యువతే ప్రజాస్వామ్యానికి బలమైన ఆయుధం

"దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది" అనే మాట మనం తరుచుగా వింటుంటాం. కానీ ఆ మాటకు నిజమైన అర్థం ఎప్పుడు వస్తుంది అంటే యువతకు రాజకీయ వ్యవస్థ పైన స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడు మాత్రమే. కానీ రాజకీయాల పట్ల నిర్లక్ష్యం చూపించే యువత ఉన్నంత కాలం దేశ భవిష్యత్తు మెరుగుపడదు.నేటి యువత రాజకీయాలను ఎలా చూస్తున్నారంటే కేవలం అవినీతి, స్వార్థం, అధికారం కోసం మాత్రమే రాజకీయ రంగలోకి వస్తున్నారు అనే కోణంలో చూస్తున్నారు. ఈవిదంగా చూసే దృక్పథమే అత్యంత ప్రమాదకరం. రాజకీయనీ పట్టించుకోకపోవడం అంటేమన జీవితాల్ని ఇతరుల చేతుల్లో పెట్టడమే. పాఠశాలలో పిల్లలకి సరైన విద్య అందుతుందా లేదా విద్యార్థులకి స్కాలర్షిప్ ఇస్తున్నారా లేదా,సకలంలో ఉద్యోగా ప్రకటనలు ప్రభుత్వం చేపడుతుందా లేదా, రైతులు పండించిన పంటలులు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కటిస్తుందా లేదా, అలాగే ప్రతీ మండలానికి ఒక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తున్నారా లేదా, మనం రోజువారీగా వాడుకుంటున్న నిత్యావసరమైన సరుకుల పైన ధరలు ఇవన్నీ రాజకీయ నిర్ణయాల ఫలితాలే. రాజకీయాల పైన అవగాహనా లేకపోతే మన జీవితాలపై మనమే బూరుద చాలుకోవడం అవుతుంది.ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న అతి ముఖ్యమైన హక్కు ఓటు హక్కు. కానీ ఈ హక్కును వినియోగించుకునే విషయంలో యువత వెనకడుగు వేస్తోంది. ఓటు వేయకపోవడం ఒక నిర్లక్ష్య చర్య కాదు అది ప్రజాస్వామ్యానికి చేసే అన్యాయం. ఓటు వేయని యువతకు తర్వాత పాలనపై విమర్శ చేసే నైతిక హక్కు కూడా తగ్గిపోతుంది. ఈ నిజాన్ని యువత గ్రహించాల్సిన అవసరం ఉంది.రాజకీయ అవగాహన లేకపోతే యువత భావోద్వేగాలకు బానిసలవుతుంది. కులం, మతం, ప్రాంతం, భాష వంటి అంశాల ఆధారంగా రాజకీయాలు యువతను మభ్యపెడతాయి. సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాల్సిన రాజకీయాలు, ప్రజలను విడదీసే ఆయుధాలుగా మారుతున్నాయి. ఈ ప్రమాదకర ధోరణిని అడ్డుకోవాలంటే ఆలోచించే, ప్రశ్నించే యువత అవసరం.ఈ కాలంలో సోషల్ మీడియాను యువత విచ్చలవిడిగా ఉపయోగిస్తున్నారు కానీ, అక్కడ ఏది నిజం,ఏది అబద్ధం అని తెలుసుకోలేక పోతున్నారు.తప్పుడు ప్రచారాలు యువత ఆలోచనలను ప్రభావితం చేస్తున్నాయి. రాజకీయ అవగాహన ఉన్న యువత మాత్రమే ఈ సమాచారాన్ని విశ్లేషించి నిజాన్ని గుర్తించగలుగుతుంది. లేదంటే యువత అనుకోకుండా తప్పుదోవన పడే అవకాశం ఎక్కువగా ఉంది.యువతలో రాజకీయ చైతన్యం పెరగాలంటే విద్యా వ్యవస్థ మారాలి. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా రాజ్యాంగ విలువలు, పౌర బాధ్యతలు, ప్రజాస్వామ్య విధానాలు ఆచరణలో ఎలా పనిచేస్తాయో నేర్పాలి. యువ పార్లమెంట్లు, చర్చా వేదికలు, సామాజిక సమస్యలపై వాదనలు యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి.యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటే పాలనపై ప్రజల పట్టు పెరుగుతుంది. అధికారంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి వస్తుంది. అవినీతికి చోటు తగ్గుతుంది.నూతన ఆలోచనలు, కొత్త దృక్పథాలు రాజకీయ వ్యవస్థలోకి వస్తాయి. మంచి రాజకీయాలు మంచి సమాజాన్ని నిర్మిస్తాయి.రాజకీయ అవగాహన అంటే కేవలం హక్కులు తెలుసుకోవడం మాత్రమే కాదు బాధ్యతలు కూడా గుర్తించుకోవడం. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని, పరిష్కారాల కోసం ఆలోచించే సామర్థ్యం యువతలో పెరగాలి. అప్పుడు మాత్రమే యువత నిజమైన మార్పుకు కారకులవుతారు. రాజకీయాల నుంచి పారిపోవడం యువతకు పరిష్కారం కాదు. రాజకీయాలను శుద్ధి చేయడం యువత బాధ్యత. చైతన్యం లేని యువత ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది; అవగాహన కలిగిన యువత ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుంది. దేశ భవిష్యత్తును మార్చే శక్తి యువతలోనే ఉంది కానీ ఆ శక్తి రాజకీయ అవగాహనతోనే వెలుగులోకి వస్తుంది.



ఏర్పుల వర్షశ్రీ (ఎంసిజె)

TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య  సంపుటి 1  సంచిక 52  నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ .  శుక్రవారం 09 జనవరి 2026  వెల 4:00

# రెండేళ్లలో పదేళ్ల అభివృద్ధి

- వేయికోట్లతో విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం.
- నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి.



**నాగర్‌కర్నూల్, జనవరి 8 (నిజాయితి):** నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని విద్యా వైద్యం వ్యవసాయ వంటి అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, గత రెండేళ్లలోనే పదేళ్ల అభివృద్ధి చేసేందుకు దాదాపు వేయి కోట్ల నిధులు తీసుకోచ్చినట్లు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో ఎండబెట్ల వద్ద హై లెవల్ బ్రిడ్జికి 10కోట్లు, సీసీ రోడ్లకు 20కోట్ల రూపాయలు, బస్టాండుకు 12కోట్లు, సిర్సవాడ బ్రిడ్జికి 20కోట్లు, యంగ్ ఇండియా స్కూల్ కు 200కోట్లు, అసంపూర్తిగా ఉన్న మార్కండేయ రిజర్వాయర్ కు 25కోట్లు మంజూరుచేయించి ప్రారంభించామన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలు పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తానన్నారు. అలాగే స్త్రీశక్తి భవన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలభవనం, ప్రజల కోరిక మేరకు ఆర్టీఏ కార్యాలయం మార్చామన్నారు. ముస్లింల షాదీఖానా కోసం 3కోట్లకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు త్వరలో మంజూరవుతాయన్నారు. తెల్కపల్లికి డిగ్రీ కళాశాల మంజూరు అయ్యిందన్నారు. అన్ని మండలాల్లో అభివృద్ధి జరిగేలా చూస్తామన్నారు. ఈ రెండేళ్లలో నియోజకవర్గంలో దాదాపు వేయి కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 45కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామన్నారు. పెద్ద ఎత్తున చేపట్టిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి ఉందన్నారు. అలాగే ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం, పింఛన్లులాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు నాగర్‌కర్నూల్ నుండి తరలిపోయిన బీసీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను తిరిగి ఇక్కడికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఎలాంటి కార్యక్రమాలు ఉన్నా తాను పాల్గొంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8,9,10 తరగతులు చదివే విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా (షూస్)బూట్లు అందిస్తామన్నారు. వట్టెం పంపు హౌజ్ కు కరెంటు మంజూరు చేయించామని, నిర్వాసితులకు ఆర్థిక శాతం అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఇంటి పోరుతో కేటీఆర్ సీఎం రేవంత్ ని విమర్శిస్తున్నారన్నారు. తనకంటే ముందు రేవంత్ సీఎం కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోవడం లేదన్నారు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా రేవంత్ సీఎం అయ్యారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విమర్శించే కేటీఆర్ ముందుగా ఇంటి పంచాయతీ తేల్చుకోవాలని, ఇంటి ఆడపడుచు కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి లేదన్నారు. బల్లగుద్ది చెప్తున్నా రాష్ట్రంలో, నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీదే అధికారం అన్నారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వారితోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు తదితరులు ఉన్నారు.

# అక్రమ మద్యంమాదకద్రవ్యాల కట్టడిలో ఎక్సైజ్ అధికారుల పాత్ర కీలకం.

## - మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్‌కర్నూల్, జనవరి 8 (నిజాయితి) :** అక్రమ మద్యంమాదకద్రవ్యాల కట్టడిలో ఎక్సైజ్ అధికారుల పాత్ర కీలకం. మంత్రి జూపల్లి కృష్ణారావుహైదరాబాద్, జనవరి 8 ( నిజాయితి )అక్రమ మద్యం, మాదకద్రవ్యాల నివారణలో ఎక్సైజ్ శాఖ అధికారులు నిబద్ధతతో పని చేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ ఫోరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో నిరంతర సోదాలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మద్యం విధానాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాల నివారణలో రాజీలేని పోరాటం చేయాలన్నారు. ఎక్సైజ్ అధికారుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# ఉర్సు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకం.!

**- హజరత్ సయ్యద్ ఖాదర్ వలి ఉర్సులో పాల్గొన్న చింతలపల్లి జగదీశ్వర్ రావు**



**కొల్లాపూర్, జనవరి 8 (నిజాయితి) :** కొల్లాపూర్ పట్టణ పరిధిలోని ముస్లింల ఆరాధ్య దైవం హజరత్ సయ్యద్ ఖాదర్ వలి ఉర్సు ఉత్సవాలలో గురువారం కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఉర్సు ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులను పలకరించి, ఉత్సవాల ఏర్పాట్లపై నిర్వాహకులతో వివరాలు తెలుసుకున్నారు. ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తాయని, అన్ని వర్గాల ప్రజలు కలిసి పాల్గొనడం సమాజ ఐక్యతకు దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 50 వేల లంచం తీసుకుంటూ

## ఏసీబీకి చిక్కిన దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్.




**హైదరాబాద్, జనవరి 8 (నిజాయితి) :** హైదరాబాద్‌లో ఫిర్యాదుదారునికి సంబంధించిన ఒక సర్వే నంబర్‌పై సర్వే నివేదిక అందించేందుకు రూ. 1,50,000 లంచం డిమాండ్ చేసిన దేవాదాయ శాఖ అధికారి ఏసీబీ వలకు చిక్కాడు. తెలంగాణ దేవాదాయ కమిషనర్ కార్యాలయంలోని సహాయ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న దేవాదాయ ఇన్స్పెక్టర్ ఆకవరం కిరణ్ కుమార్ గురువారం బాధితుడి నుండి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. డిమాండ్ చేసిన మొత్తంలో భాగంగా రూ. 50,000 స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ఇన్స్పెక్టర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్టు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఎవరైనా ప్రభుత్వ సేవకులు లంచం డిమాండ్ చేసినట్లయితే వెంటనే తెలంగాణ అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ సర్పంచ్..

## తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేరికలు



**హైదరాబాద్, జనవరి 08 (నిజాయితి) :** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గురువారం కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ దివ్యశ్రీ రంజిత్, వార్డు మెంబర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలకే పరిమితమైందని తీవ్ర విమర్శలు చేశారు. రైతు భరోసా, యూరియా, వ్యవసాయ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. పాలమూరు ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నీటి ప్రాజెక్టులపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు నీటి పాఠాలు చెబుతాననడం విడ్డూరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాల నుంచి తెలంగాణను కాపాడాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, రాబోయే మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడే పరిస్థితి వచ్చిందని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి కష్టాలు లేవని కేటీఆర్ గుర్తు చేశారు.

శుక్రవారం
జనవరి 08, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# పెద్దాయపల్లిలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల ప్రారంభం

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా నిర్మాణ పనులకు శ్రీకారం
- సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేసిన నిధులతో విద్యా రంగంలో కీలక ముందడుగు



**హైదరాబాద్, జనవరి 08 (నిజాయితి) :** పెద్దాయపల్లిలో ₹200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల ప్రారంభంలి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా నిర్మాణ పనులకు శ్రీకారంలి సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేసిన నిధులతో విద్యా రంగంలో కీలక ముందడుగులి మెగా కంపెనీ ఆధ్వర్యంలో పాఠశాల భవనం నిర్మాణంజడ్చర్ల బాలానగర్ మండలం, జనవరి 08,బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి సమీపంలో సుమారు ₹200 కోట్ల నిధులతో మెగా కంపెనీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు మాట్లాడుతూ, గత సంవత్సరం =&దీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఈ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. జడ్చర్ల నియోజకవర్గానికి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దాదాపు ₹200 కోట్ల నిధులను ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ భారీ విద్యా ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను మెగా కంపెనీ చేపట్టిందని, రెండు సంవత్సరాల వ్యవధిలో నాణ్యమైన నిర్మాణ ప్రమాణాలతో పనులను పూర్తి చేస్తామని కంపెనీ ప్రతినిధులు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం జడ్చర్ల నియోజకవర్గంలోని అనేకమంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని, విద్యా రంగంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు తెలిపారు. విద్యాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తాయని ఆయన పేర్కొన్నారు.

## ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

- ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలి
- ప్రజా పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేరాలి.
- స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, జనవరి 08 (నిజాయితి) :** ఓట్లు వేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంతో పాటు ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేయాలని సూచించారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని తీగల వెంకటస్వామి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం వ్యాప్తంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని, కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏసీబీ వలకు చిక్కిన సివిల్ సప్లై డిఎం.

## - రూ.50 వేలు లంచం డిమాండ్.

**వనపర్తి, జనవరి 8 (నిజాయితి) :** వనపర్తి జిల్లా పౌరసరఫరాల సంస్థలో పనిచేస్తున్న డీఎం జగన్మోహన్ రూ.50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఓ రైస్‌మిల్లుకు సీఎంఆర్ అనుమతి ఇవ్వడానికి రూ.1.70 లక్షలు డిమాండ్ చేయగా, బాధితుడితో రూ.50 వేలకు ఒప్పందం కుదిరింది. తన కార్యాలయం నుంచి ఇంటికి వెళుతున్న సమయంలో ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో కారులో లంచం తీసుకుంటుండగా పక్కా సమాచారం మేరకు ఏసీబీ అధికారులు దాడి చేసి అరెస్ట్ చేశారు. నిందితుడిని శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు.



# ఆపరేషన్ స్మైల్‌ను విజయవంతం చేయాలి

- జనవరి నెలంతా ఆపరేషన్ స్మైల్ ప్రత్యేక తనిఖీలు,
- బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు,
- చట్టవిరుద్ధంగా బాల కార్మికులను వినియోగిస్తే జైలు శిక్ష,

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్‌కర్నూల్, జనవరి 08 (నిజాయితి) :** బాల కార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో 12వ ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఃఃఃజిల్లాలో బాల కార్మికులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ మేరకు జనవరి 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని వివిధ శాఖల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా కార్మిక శాఖ, పోలీస్, విద్య, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలు సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. పరిశ్రమలు, హోటళ్లు, లాడ్జీలు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, వర్క్‌షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. తనిఖీల సమయంలో బాల కార్మికులు లేదా సహాయకులుగా అవసరమైన పిల్లలు గుర్తిస్తే వెంటనే వారిని రక్షించి పునరావాస చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు లేదా వీధుల్లో తిరుగుతున్న పిల్లలు కనిపిస్తే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కూడా కోరారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని హెచ్చరించారు. అలాగే బడికి దూరమైన పిల్లలను గుర్తించి తక్షణమే పాఠశాలల్లో చేర్పించే చర్యలు తీసుకోవాలని, వారి విద్యకు అవసరమైన అన్ని సహాయాలు అందించాలని అధికారులను ఆదేశించారు. కుటుంబాలకు దూరంగా జీవిస్తున్న పిల్లలను గుర్తించి, వారి వివరాలు సేకరించి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వద్దకు చేర్చాలని తెలిపారు. గత సంవత్సరం 33 కేసులు నమోదు కాగా 28 ఎఫ్ఐఆర్ చేయడం జరిగిందని, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సఖి కేంద్రం నిర్వహణలో నిర్వహించే కేసుల వివరాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారిని రాజేశ్వరి, జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణ్ రావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం, సఖి కేంద్రం కార్యదర్శి సునీత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి శిబిరం విజయవంతం...

**తెల్కపల్లి, జనవరి 08 (నిజాయితి) :** ప్రజలను చైతన్యం చేసి అవగాహన కల్పించడం ద్వారా క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టగలమని జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్ సూచించారు. నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి మండలం కార్వంగా గ్రామంలో గురువారం నాడు క్షయ వ్యాధి గ్రస్తులకు గుర్తింపు శిబిరం నిర్వహించారు. భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో జిల్లాలోని అన్ని గ్రామాలలో క్షయ వ్యాధి గుర్తింపు శిబిరాలు నిర్వహించడం హర్షించదగ్గ పరిణామని డాక్టర్ రఫీక్ అన్నారు. శిబిరానికి హాజరైన వ్యాధి అనుమానిత ప్రజల నుండి వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు,మందులు సకాలంలో వినియోగించుకున్నట్లయితే క్షయ వ్యాధిని సత్వరమే నివారించగలుగుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ రిపోర్టింగ్ అధికారి మినహాజ్, టీవీ టీబి సూపర్వైజర్ శ్రీనివాసులు, భవిష్య భారత్ మేనేజర్ సజ్జదలి, ఎమ్మెల్ హెచ్ పి అలివేలు, ఏఎన్ఎం ఇందిర, రేడియోగ్రాఫర్స్ ఆమన్, చందు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేరిన టిఆర్ఎస్ సర్పంచ్



**తెల్కపల్లి, జనవరి 08 (నిజాయితి) :** ఈరోజు తెలకపల్లి మండలంలోని గట్టురావిపాకుల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. సర్పంచ్ దొంతు విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ తైలీ శ్రీనివాసులు, జంగిడి అశోక్ రెడ్డి, దొంతు గిరిబాబు,చేటమోని నాగశేషు, చేటమోని సైదులు,చేటమోనిశివ, సుగురు పెద్ద వెంకటయ్య, వేముల శ్రీనివాసులు గౌడ్, సుగురు శ్రీనివాసులు, గౌని కృష్ణయ్య, దొంతు శేఖర్, కొప్పునూరు మల్లయ్య, శర్పుద్దిన్, వేనేపల్లి అశోక్, గొడుగు వెంకటయ్య, గద్ద రాములు, తైలి బాలస్వామి, తైలిరవీందర్, గౌని లింగస్వామి. తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**తెల్కపల్లి, జనవరి 08 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా, తెలకపల్లి మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన చింత కుంతల బాలరాజు తండ్రి ఏకాశి, వయస్సు.23 అనే వ్యక్తి శుక్రవారం ఉదయం 9 గం. లకు పల్లి చేను కి నీరు పెట్టడానికి పొలం దగ్గరకి వెళ్ళి, ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోయినాడు. ఈ విషయంలో మృతుడి తండ్రి ఏకాశి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించ నైనది.

# రివర్ బేస్ మెంట్ అంటే ఏంటనేది తెలుసుకుని మాట్లాడాలి : నారాయణ

**అమరావతి, జనవరి 8 (నిజాయితి) :** రివర్ బేస్ మెంట్ అంటే ఏంటనేది తెలుసుకుని మాట్లాడాలి : నారాయణ నదీ గర్భంలో నిర్మాణాలు కడుతున్నారని ప్రజల్ని వైసిపి తప్పుదోవ పట్టిస్తోందని మంత్రి నారాయణ తెలిపారు. నదీ గర్భంలో రాజాధాని కట్టడంలేదని, మాజీ సిఎం జగన్ హయాంలో కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 3 వేల కోట్లు ఇవ్వలేదని అన్నారు. జగన్ రాజధాని వ్యాఖ్యలపై నారాయణ కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బుధవారం నుంచి ల్యాండ్ పూలింగ్ ప్రారంభించామని, రాజధాని పనులకు బ్రేక్ వేసేందుకు వైసిపి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. లీగల్ గా ఎలాంటి ఇష్యూ లేకుండా వర్క్ చేస్తున్నామని, వర్షాల వల్ల అమరావతి పనులు జరగలేదని తెలియజేశారు. టిడిపి అధికారంలోకి రాగానే అమరావతి పునర్ నిర్మాణం చేపట్టామని, రాజధాని మాస్టర్ ప్లాన్ ఏంటి అనేదానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. రివర్ బెడ్ అంటే ఏంటి? రివర్ బేస్ మెంట్ అంటే ఏంటనేది తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. జగన్ మోహన్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడడం తప్పు అని.. వాస్తవాలు తెలియకుండా ప్రజలను తప్పుదోవ పట్టించుడం తగదు అని అన్నారు. రెండో విడత భూసమీకరణకు రైతులు ముందుకు వస్తున్నారని, జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదు అని హెచ్చరించారు. రాబోయే ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తామని, రెండున్నరేళ్లలో లేఔట్ రోడ్లు పూర్తి చేస్తామని అన్నారు. మూడేళ్లలో ఐకానిక్ భవంతుల నిర్మాణం పూర్తి చేస్తామని, ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తే 11 సీట్లు..సున్నాకు చేరుకుంటాయని నారాయణ పేర్కొన్నారు..



# చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత వాళ్లకు లేదు జెసి ప్రభాకర్

**అమరావతి, జనవరి 8 (నిజాయితి) :** చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత వాళ్లకు లేదు: జెసి ప్రభాకర్ ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే అర్హత వైసిపి వాళ్లకు ఉందా? అని టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వ్యాఖ్యలకు జెసి కౌంటర్ ఇచ్చారు. రాయలసీమలిఫ్ట్‌పై వైఎఆస్ఆర్‌సిపి వాళ్లు ఏం చేశారని నిలదీశారు. ధర్మవరం మాజీ ఎంఎల్ఎ వెంకట్రామిరెడ్డి రాయలసీమకు పౌరుషం లేదని మాట్లాడతున్నారని మండిపడ్డారు. తాడిపత్రి మాజీ ఎంఎల్ఎ పెద్దారెడ్డికి పౌరుషం లేదని విమర్శించారు. చీము రక్తం ఉంటే తాడిపత్రి రావాలని సవాల్ విసిరారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి కుటుంబానికి మాజీ సిఎం జగన్ ఈ సారి ఎంఎల్ఎ టికెట్ ఇవ్వరని దుయ్యట్టారు. ధర్మవరానికి వెంకట్రామి రెడ్డి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. సిఎం చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహి అని కేతిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. గతంలో ఆల్మట్టి విషయంలో మౌనంగా ఉండి ద్రోహం చేశారని.. రాయలసీమకు వచ్చిన ఎయిమ్స్, బ్యాంకులు, హైకోర్టును కూడా తరలించుకుపోతున్నారని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తీవ్ర విమర్శలు చేసిన విషయం విధితమే.



# రాయలసీమ లిఫ్ట్ వాస్తవాలు అందరికీ తెలియాలి: జగన్

**అమరావతి, జనవరి 8 (నిజాయితి) :** స్వలాభం కోసం ఎపి సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఎంతటి ద్రోహమైనా చేస్తారని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. రాయలసీమకు, నెల్లూరుకు ఆ ప్రాజెక్టు సంజీవని వంటిదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎపి సిఎం చంద్రబాబుకు రహస్య ఒప్పందం ఉందని తెలుస్తోందని, చంద్రబాబు స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను తాకట్టు పెట్టారని విమర్శించారు. 800 అడుగులలోపే 2 టిఎంసిల నీళ్లు తీసుకునేలా తెలంగాణలో పాలమూరు- రంగారెడ్డి మొదలు పెట్టారని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వెనుక గొప్ప ఆలోచన ఉందన్నారు. శ్రీశైలం నుంచి రోజుకు 8 టిఎంసిలు నీళ్లు అవుతుంటే ప్రాజెక్టు ఎప్పుడు నిండుతుందని, కిందున్న రాయలసీమ, నెల్లూరు పరిస్థితి ఏంటి? అని, ఈ విషయంలో చంద్రబాబు ఏ రోజైనా ఆలోచన చేశారా? అని జగన్ ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడుకు 101 టిఎంసిల కేటాయింపు ఉన్నాయని, కానీ..20 ఏళ్లలో రెండు, మూడు సార్లే ఆ నీటిని తీసుకున్నామని గుర్తు చేశారు. ఇలాంటి చరిత్ర హీనులు దేశంలో ఉండరని విమర్శించారు.

రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మాట్లాడుతున్నారని, చంద్రబాబు మౌనం వల్ల శ్రీశైలం భాగంలో తెలంగాణ ప్రాజెక్టులు చేపట్టిందని తెలియజేశారు. ఎస్ఎల్ బిసి 45 టిఎంసిలు తరలించేలా పనులు చేస్తున్నారని, 777 అడుగుల నుంచే ఎడమవైపు పవర్ హౌస్ ద్వారా 4టిఎంసి నీళ్లను తెలంగాణ ఖాళీ చేస్తోందని పేర్కొన్నారు. నీళ్లు లేకుండా మనం ఇబ్బందులు పడుతున్నామని, రాష్ట్రానికి, రాయలసీమ ప్రయోజనానికి విఘాతం కలిగించేలా చంద్రబాబు నిర్ణయాలు ఉన్నాయని మండిపడ్డారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన చంద్రబాబు నోరు మెదపడం లేదని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ వాస్తవాలు అందరికీ తెలియాలని, రాయలసీమ లిఫ్ట్ ను ఆపించాలని తెలంగాణ సిఎం ప్రకటించారని తెలియజేశారు. ఈ పరిస్థితిని చక్కబెట్టడం కోసం వైఎస్ హయాంలో చర్యలు తీసుకున్నామని, 800 అడుగుల్లోనే 3 టిఎంసిలు తీసుకునేలా రాయలసీమ ఎత్తిపోతల చేపట్టామని అన్నారు. అక్కడ కట్టింది రిజర్వాయర్ కాదు..స్టెబిలైజింగ్ రిజర్వాయర్ అని ఎపి ప్రజలకు నష్టం జరగకుండా చూడాల్సిన ధర్మం



తమకు ఉందని జగన్ పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు పేరుతో క్రెడిట్ చోరీ చేస్తున్నారని, ఎయిర్ పోర్టు పేరుతో భూ దోపిడీకి పాల్పడాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ హయాంలో భోగాపూరం ఎయిర్ పోర్ట్ పనులు వేగంగా జరగాలని చూశామని, మొదటి 15 వేల ఎకరాలని..తర్వాత 5 వేల ఎకరాలు కావాలన్నారని అన్నారు. 2,700 ఎకరాల భూసేకరణను తమ ప్రభుత్వంలోనే పూర్తి చేశామని, మూడు గ్రామాల్లో 400 కుటుంబాలను తరలించామని అన్నారు. కేంద్రమంత్రి గడ్కరీ భోగాపురం తమ డ్రీమ్ ప్రాజెక్టు అని చెప్పారని, చంద్రబాబు, సివిల్ ఏవియేషన్ మంత్రి.. క్రెడిట్ చోరీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు వెళ్లిపోయారని దుష్ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు వచ్చేలోపు చంద్రబాబు అబద్ధాలు ప్రపంచాన్ని చుట్టేస్తున్నాయని అన్నారు. తమ హయాంలో తయారీ రంగంలో దేశంలోనే ఎపి ఐదో స్థానంలో ఉందని, చంద్రబాబు తప్పుడు ప్రచారాలను బద్ధలు చేస్తూ ఆర్ బిఐ నివేదిక ఇచ్చిందని తెలిపారు.

ఇలాంటి ప్రచారాలు చంద్రబాబుకు అలవాటైనవేనని చురకలంటించారు. సౌత్ ఇండియా ఎపి మొదటి స్థానంలో ఉందని, తమ హయాంలో పారిశ్రామిక రంగంలో వృద్ధి రేటులో ఎపి దేశంలో ఐదో స్థానం.. సౌత్ ఇండియా ఫస్ట్ ప్లేస్ ఉందని తెలియజేశారు. చంద్రబాబు హయాంలో పారిశ్రామికవేత్తలు బెదిరి పారిపోతున్నారన్నది వాస్తవం అని చెప్పారు. వీళ్లకు కప్పం కట్టకపోతే రాష్ట్రంలో పరిశ్రమను నడిపే పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. పారిశ్రామిక ప్రతిపాదనల్లో దేశంలో ఎపి నెంబర్ వన్ అంటున్నారని కొనియాడారు. ఎమ్ఎస్ఎమ్ఇ సెక్టార్ లో వైసిపి హయాంలో 32 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, టిడిపి హయాంలో తొమ్మిదున్నర లక్షల ఉద్యోగులు ఇచ్చారని అన్నారు. ఇవి చంద్రబాబు రిలీజ్ చేసిన డాక్యుమెంట్లలోని లెక్కలేనని, ఎవరి హయాంలో విధ్వంసం జరిగింది? ఎవరి హయాంలో పారిశ్రామికవేత్తలు బెదిరిపోతున్నారని? నిలదీశారు. పరిశ్రమల పేరుతో చంద్రబాబు చేసేవన్నీ స్కాములేనని, పరిశ్రమల ముసుగులో తన మనుషులు, బినామీలకు భూములను కారుచౌకగా కట్టబెట్టుతున్నారని జగన్ ఆరోపణలు చేశారు

# అమెరికాలో రోడ్డు ప్రమాదం... పాలకొల్లు వాసులు మృతి



**అమెరికా జనవరి 8 (నిజాయితి) :** అమెరికాలో రోడ్డు ప్రమాదం... పాలకొల్లు వాసులు మృతి వాషింగ్టన్: అమెరికాలోని వాషింగ్టన్‌లో రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంది. కారు ప్రమాదంలో ఆంధ్రాకు చెందిన దంపతులు దుర్మరణం చెందారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కొటికలపూడి కృష్ణ కిశోర్(45), ఆశ(40) అనే దంపతులు తన కుమారుడు, కూతురుతో కలిసి వెళ్తుండగా కారును మరో వాహనం ఢీకొట్టడంతో ఇద్దరు ఘటనా స్థలంలోనే చనిపోయారు. కూతురు, కుమారుడు గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. కిశోర్ పది సంవత్సరాల క్రితం అమెరికాలో సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తున్నారు. ఈ కుటుంబం డిసెంబర్ నెలలో సొంతూరుకు వచ్చి తిరిగి అమెరికాకు వెళ్లిపోయారు. దుబాయ్‌లో కొత్త సంవత్సర వేడుకలు కూడా జరుపుకున్నారు. దంపతుల మృతితో పాలకొల్లులో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# మేడారం జాతరకు కెసిఆర్‌ను ఆహ్వానించిన మంత్రులు

**మేడారం, జనవరి 8 (నిజాయితి) :** మేడారం జాతరకు కెసిఆర్‌ను ఆహ్వానించిన మంత్రులు జనవరి 28 నుంచి 31 వరకు మేడారం మహా జాతర జరగనుంది. ఈ క్రమంలో మేడారం అభివృద్ధికి ప్రభుత్వం రూ.230 కోట్లతో విస్తృత పనులు చేపట్టింది. ఈ మహాజాతరకు సర్కార్ పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రముఖులకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికలను అధికారికంగా అందజేశారు. తాజాగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను సర్కార్ ఆహ్వానించింది. గురువారం మంత్రులు సీతక్క, కొండా సురేఖలు.. ఎర్రవల్లిలోని కెసిఆర్ నివాసానికి చేరుకుని ఆయనను కలిశారు. మేడారం జాతరకు రావాలని మంత్రులు స్వయంగా ఆహ్వానం పత్రిక అందజేశారు.

కాగా, ఈ నెల 19న సమ్మక్క-సారలమ్మల గద్దెలు, ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్నారు. సరికొత్తగా అభివృద్ధి చేసిన మేడారం ఆలయ ప్రాంగణం మరో వెయ్యి సంవత్సరాల పాటు నిలిచేలా, పూర్తిగా రాతి కట్టడాలతో నిర్మితమవుతోంది. సమ్మక్క సారలమ్మల త్యాగాలు, ఆదివాసీల చరిత్ర ప్రతిబింబించేలా ద్వారాలు, ప్రహరీలు రూపొందించారు. ఆదివాసి సంస్కృతి, ఆధ్యాత్మికత, ఆధునికత సమ్మేళనంగా మేడారం ముస్తాబైంది. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు మేడారాన్ని దర్శించుకుంటున్నారు.



# నిరుద్యోగుల ఆందోళన..అశోక్ నగర్‌లో ఉద్రిక్తత



**హైదరాబాద్, జనవరి 08 (నిజాయితి) :** హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో మరోసారి భారీగా నిరుద్యోగ యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదంటూ నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గురువారం సాయంత్రం అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ వద్దకు చేరుకుని సర్కార్‌కు వ్యతిరేకంగా నిరుద్యోగులు నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అశోక్‌నగర్‌లో భారీగా పోలీసులు మోహరించి.. నిరుద్యోగులను గుంపులుగా ఉండకుండా చెదర గొడుతున్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలిస్తున్నారు. దీంతో అశోక్‌నగర్‌లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

# బిజెపి.. రాజ్యాంగాన్ని రద్దు చేయబోతుంది

**హైదరాబాద్, జనవరి 08 (నిజాయితి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడబోతుందని.. భారత రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ రద్దు చేయబోతున్నట్లు ఆరోపించారు. ఎన్డియే కూటమికి అనుకున్న మెజార్టీ రాకపోవడంతో.. రాజ్యాంగాన్ని మార్చలేకపోయారన్నారు. రాజ్యాంగాన్ని మార్చలేకపోయారు కానీ.. వేరే రూపంలో హక్కులు కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు హక్కును తీసేసే కుట్రలో భాగంగానే ూ×=ను తీసుకొచ్చారని విమర్శించారు. కోట్లాది మంది పేదలను దేశ పౌరులే కాదని చిత్రీకరించే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. భూమి లేని పేదలకు ఆహారభద్రత కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ తెచ్చిందని.. కానీ, కేంద్రం ఆ పథకంపై కూడా కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.



TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
శుక్రవారం,
జనవరి 09, 2026



# దేశాన్ని రక్షంచాల్సిన హెూంమంత్రి నీచంగా వ్యవహరిస్తున్నారు
## ఐప్యాక్ ఆఫీసుల్లో ఈడీ దాడులపై మమతా ఫైర్

**బంగాల్:** మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా కోల్‌కతాలోని ఐప్యాక్ కార్యాలయంలో ఈడీ సోదాలు చేపట్టింది. ఆ సంస్థ సహవ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసంలో కూడా సోదాలు చేస్తోంది. ప్రతీక్ జైన్ తృణముల్ కాంగ్రెస్ ఐటీ సెల్ అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారు. అటు ఈడీ దాడులను నిరసిస్తూ బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ప్రతీక్ జైన్ నివాసానికి వెళ్లారు. ఫేక్ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణంలో భాగంగా ఈ సోదాలు చేపట్టినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా అయితే,రాజకీయ కుట్రలో భాగంగానే తనిఖీలు చేస్తున్నారని మమత దుయ్యబట్టారు. తమ పార్టీకి చెందిన హార్డ్‌డిస్క్, అభ్యర్థుల జాబితా, సంస్థాగత డేటాను ఈడీ అధికారులు సీజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మమత ఆరోపించారు. ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ దాడులను రాజకీయ ప్రేరేపితమైనవిగా ఆమె అభివర్ణించారు. తమ పార్టీకి చెందిన వ్యూహాలను తెలుసుకునేందుకే ఈడీ సోదాలు జరుపుతోందని అన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన నివేదికలను సేకరించడమే ఈడీ పనా అని మమత ప్రశ్నించారు. దేశాన్ని రక్షంచాల్సిన హెూంమంత్రి నీచంగా వ్యవహరిస్తున్నారని అమిత్ షాను ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచేందుకు సర్



పేరుతో ఓటరు జాబితా నుంచి ఓటర్ల పేర్లను తొలిగిస్తూ మరోపక్క తమ పార్టీకి చెందిన సమాచారాన్ని దొంగలిస్తున్నారని మమత ఆరోపించారు."అసలు ఇక్కడ ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఐ ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్‌కు కాల్ చేశాను. కానీ అక్కడ ఎవరూ ఫోన్? ఎత్తడం లేదు. ఆ తర్వాతే ఈడీ సోదాలు చేస్తుందని, ఫోన్‌లు తీసుకుందని నాకు తెలిసింది. మీ హెూం మంత్రి అమిత్ షాను నియంత్రణలో పెట్టండి. ఒకవేళ మీరు మాతో పోటీపడలేమంటే మరి ఎందుకు బంగాల్?కు వస్తున్నారు? ప్రజాస్వామ్య పద్ధతిలో మమ్మల్ని ఓడించండి. కేంద్ర ఏజెన్సీలను ఉపయోగించి మా పత్రాలు, వ్యూహాలు, ఓటర్ల డేటాను దొంగిలించాలని చూస్తున్నారు. ఇవన్నీ చేయడం వల్ల మీరు గెలుచుకునే సీట్ల సంఖ్య సున్నాకు చేరుతుంది. ఈ సోదాలు రాజ్యాంగవిరుద్ధం. రాజకీయ కుట్రలో భాగంగానే ఈ తనిఖీలు చేస్తున్నారు. మా పార్టీ రాజకీయ వ్యూహం, అభ్యర్థుల జాబితా, రహస్య సమాచారాన్ని తెలుసుకునేందుకే ఈడీతో ఈ దాడులు చేయిస్తున్నారు. ఇదేనా ఈడీ పని? బీజేపీ కార్యాలయంపై తాము సోదాలు జరపలేమా? ఎన్నికల్లో గెలిచేందుకు సర్ పేరుతో ఓటరు జాబితా నుంచి ఓటర్ల పేర్లను తొలిగిస్తున్నారు. మరోవైపు టీఎంసీ పార్టీ హార్డ్‌డిస్క్‌ను తీసుకునే ందుకు ఈడీ అధికారులు ప్రయత్నిస్తున్నా రు."మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రిప్రతీక్ జైన్ నివాసానికి సీఎం వెళ్లడంపై బీజేపీ విమర్శలుమరోవైపు ఈడీ దాడులు జరుగుతుం డగా ప్రతీక్ జైన్ నివాసానికి సీఎం వెళ్లడంపై బంగాల్ ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు సువేందు అధికారి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది దర్యాప్తులో ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడమే అవుతుందని విమర్శించారు. ఇలాంటి ప్రవర్తన అనైతికం అని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. టీఎంసీతో కలిసి పనిచేస్తున్న ఐప్యాక్ ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడైన ప్రతీక్ జైన్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగానికి హెడ్‌గానూ ఉన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత నుంచి టీఎంసీతో కలిసి ఐప్యాక్ పనిచేస్తోంది. అయితే, మరికొన్ని నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి.

# ఎమ్మెల్యే గాలి సంచలన కామెంట్స్
## ఆయన ఏమన్నారో తెలిస్తే

**బళ్లారి(బెంగళూరు):** జనవరి 1న నగరంలో జరిగిన అల్లర్ల సమయంలో కాల్పుల కారణంగా రాజశేఖర్‌రెడ్డి మరణించారని, మిస్ ఫైరింగ్ కారణంగా మరణించలేదని ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే భరత్‌రెడ్డి సూచనల మేరకు తన ప్రైవేట్ గన్‌మెన్ ఆయనను ఉద్దేశపూర్వకంగా కాల్చాడన్నారు. బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని తన నివాసం వద్ద రాజశేఖర్‌రెడ్డిపై కాల్పులు జరిపిన వీడియోను చూపించి కాల్పులకు, అల్లర్లకు సతీశ్‌రెడ్డికి సంబంధం లేదన్నారు.అల్లర్లు జరిగిన తరువాత సతీశ్‌రెడ్డి రాత్రి 8 గంటలకే వెళ్లిపోయారన్నారు. రాత్రి 9గంటల తరుఆత వచ్చిన నగర ఎమ్మెల్యే నారాభరత్‌రెడ్డి ఏదో విధంగా మహర్షి కాల్మీకి విగ్రహ ఉత్సవాన్ని ఆపాలని, మాపై అపవాదు వ్యాపింపచేయాలని చూశారన్నారు. గన్‌మెన్‌కు సూచించిన విధంగా ప్రతిరోజు తనకార్యాలయానికి వచ్చే రాజశేఖర్‌రెడ్డిపై కాల్పులు జరిపారన్నారు. దీనిని చూసిన ఒకపోలీస్ సాక్షగా ఉన్నాడని చెప్పారు.తాగిన గంజాయి మత్తులో జనార్దన్‌రెడ్డి ఇంటిని తగలబెట్టి బూడిద చేస్తానని భరత్‌రెడ్డి చెప్పారని ఆయన ఆరోపించారు. జనార్దనరెడ్డిని కాల్చారా అని డీకేసీ అడిగారంటే ఆయన నా చావును కోరుకుంటున్నట్లు ఉందన్నారు. అలాంటి వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతానంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. జరిగిన ఈ అల్లర్ల నేపథ్యంలో 17న బీజేపీ పెద్ద ఎత్తున నిరసన తెలపనున్నట్లు వివరించారు. మాజీ మంత్రి శ్రీరాములు, చిన్న పక్కీరప్ప పాల్గొన్నారు.

# రష్యా చమురుపై అమెరికా కొత్త ఆంక్షల బిల్లు
## భారత్‌పై 500 శాతం సుంకాలు

**అమెరికా :** రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై భారత్, చైనా వంటి దేశాలపై ఒత్తిడి తెచ్చే లక్ష్యంతో అమెరికాలో ద్వైపక్షక (బైపార్టిసన్) ఆంక్షల బిల్లుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనాలపై సుంకాలను 500 శాతం పెంచేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు సీనియర్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ సోషల్ మీడియాలో ప్రకట ించారు.బుధవారం (స్థానిక కాలమానం ప్రకారం) అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన కీలక సమావేశం అనంతరం లిండ్సే గ్రాహమ్ ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదిక ఎక్స్?లో వెల్లడించారు. గత కొన్ని నెలలుగా డెమోక్రాట్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెన్‌థల్‌తో కలిసి తాను పనిచేస్తున్న రష్యా ఆంక్షల బిల్లుకు ట్రంప్ అనుమతి ఇచ్చారని ఆయన చెప్పారు. ఉక్రెయిన్ శాంతి చర్చలు కొనసాగుతున్న సమయంలో ఈ బిల్లు తీసుకురావడం వ్యూహాత్మకంగా సరైన సమయమని గ్రాహమ్ అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్ శాంతి కోసం కొన్ని రాయితీలు ఇస్తుంటే, రష్యా అధ్యక్ష డు పుతిన్ మాత్రం మాటలకే పరిమితమై నిరపరాధులను హతమారుస్తున్నారని గ్రాహమ్ విమర్శించారు. రష్యా నుంచి తక్కువ ధరకు చమురు కొనుగోలు చేసి పుతిన్ యుద్ధ యంత్రాంగానికి ఇంధనం అందిస్తున్న దేశాలపై చర్యలు తీసుకునే



అధికారం ఈ బిల్లు ద్వారా ట్రంప్‌కు లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలపై ఈ బిల్లు ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వచ్చే వారం ఈ బిల్లుపై బలమైన ద్విపక్ష మద్దతుతో ఓటింగ్ జరగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.అమెరికా కాంగ్రెస్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఈ బిల్లుకు సాంక్షనింగ్ ఆఫ్ రష్యా యాక్ట్ 2025 అనే పేరు పెట్టారు. ఈ బిల్లు అమలులోకి వస్తే, రష్యాపై మాత్రమే కాకుండా, రష్యాతో వ్యాపారం చేసే వ్యక్తులు, సంస్థలపై కూడా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా రష్యా నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే అన్ని వస్తువులు, సేవలపై కనీసం 500 శాతం వరకు కస్టమ్ డ్యూటీ విధించే ప్రతిపాదన ఇందులో ఉంది. ఈ పరిణామాల మధ్య, జనవరి 7న ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలొదిమిర్ జెలెన్‌స్కీ అమెరికా ప్రతినిధి బృందాన్ని కలిశారు. ఈ భేటీలో స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ పాల్గొన్నారు. రష్యాఉఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా దౌత్యపరమైన మార్గాలపై ఇరు పక్షలు చర్చించినట్లు సమాచారం.ఇదిలా ఉండగా, భారత్ఉఅమెరికా మధ్య చమురు దిగుమతులు, టారిఫ్‌ల అంశంపై ఇప్పటికే కొంత ఉద్రిక్తత నెలకొంది. ఇటీవల హౌస్ జీఓపీ సభ్యుల సమావేశంలో మాట్లాడిన అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ తనపై అసంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల కారణంగా భారత్‌పై అధిక టారిఫ్‌లు విధించాల్సి వచ్చిందని, దాంతో మోదీ సంతోషంగా లేరని ట్రంప్ అన్నారు. అయితే, భారత్ వాటిని కొంతవరకు తగ్గించిందని కూడా ఆయన పేర్కొన్నారు."మోదీతో నాకు చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. ఆయన మంచి వ్యక్తి. కానీ టారిఫ్‌ల విషయంలో ఆయన సంతోషంగా లేరు. నన్ను సంతోషపెట్టేందుకు కొన్ని మార్పులు చేశారు" అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు దిగుమతుల నేపథ్యంలో భారత్‌పై మొత్తం 50 శాతం వరకు టారిఫ్‌లు విధించినట్లు ఆయన తెలిపారు. అవసరమైతే భారతీయ వస్తువులపై మరింత టారిఫ్‌లు పెంచే అవకాశం ఉందని కూడా హెచ్చరించారు.

# ప్రజలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది

**బంగ్లాదేశ్ :** పొరుగు దేశం బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు కొనసాగుతు న్నాయి. మైమెన్‌సింగ్ నగరంలో ఓ కర్మాగారంలో పనిచేస్తున్న దీపు చంద్ర దాస్ అనే 27 ఏండ్ల హిందూ వ్యక్తిని దైవదూషణ ఆరోపణలపై ముస్లిం గుంపు కొట్టి చంపిన విషయం తెలిసిందే. అంతటితో ఆగని మూక.. అతడి మృతదేహాన్ని బహిరంగంగా వేలాడదీసి నిప్పంటించింది. ఈ ఘటన తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. అంతేకాదు, పలువురు హిందువుల ఇళ్లకు నిప్పు పెట్టడం, దాడి



చేయడం, మహిళలపై అత్యాచారాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇలా వరుస దాడులతో బంగ్లాలోని హిందువులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇక ఈ దాడులపై బంగ్లాదేశ్ పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా స్పందించారు. ఇది అనాగరికమైన, సిగ్గు చేటు చర్యగా అభివర్ణించారు.'బంగ్లాదేశ్‌లో మతపరమైన హింసకు తావులేదు. అయినప్పటికీ ఇలాంటి చర్యలు తరచూ చోటు చేసుకోవడం ఆందోళనకరం. యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వంలో దేశంలో హింస పెరిగిపోయింది. మైనారిటీలకు దేశంలో రక్షణ లేకుండా పోయింది. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ కనీస విధి. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం ఈ విషయంలో విఫలమైంది. ఇది బంగ్లాదేశ్ లోని మైనారిటీలకు మాత్రమే కాదు దేశ లౌకిక, ప్రజాస్వామ్య విధానాలకే ముప్పుగా మారుతోంది' అని హసీనా అన్నారు.

# లోక్‌సభ దర్యాప్తు కమిటీ ఏర్పాటుపై జస్టిస్ వర్మ
## పిటిషన్ తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం కోర్టు

**అలహాబాద్ :** అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు కోసం లోక్‌సభ విచారణ కమిటీ ఏర్పాటైన తీరును సవాలు చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. జస్టిస్ వర్మ తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, సిద్ధార్థ లుథ్ర వాదనలు వినిపించారు. పార్లమెంటు ఉభయసభల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు విచారణ సందర్భంగా న్యాయవాదులు రోహత్గీ, లుథ్ర తమ వాదనలు వినిపిస్తూ పార్లమెంటరీ ప్లానల్ ఏర్పాటైన




తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ ఒకేసారి అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదిస్తే ఉభయ సభలూ సంయుక్త దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని ముకుల్ రోహత్గీ అన్నారు. అయితే, న్యాయమూర్తుల చట్టం–1968లో అలాంటి నిబంధన ఏదీ లేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతిపాదిత అభిశంసన తీర్మానాన్ని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ తిరస్కరించాక లోక్‌సభ స్పీకర్ దర్యాప్తు కమిటీని నియమించరాదన్న వాదనతోనూ సుప్రీం కోర్టు ఏకీభవించలేదు. దర్యాప్తు కమిటీ ఏర్పాటులో ఏదో లోపం ఉన్నట్టు అనిపిస్తున్నా, అది మొత్తం ప్రక్రియను నిలుపుదల చేసేంత తీవ్రమైనదా? కాదా? అన్నది తేల్చాల్సి ఉందని బుధవారం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో గురువారం సుప్రీం కోర్టు ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో, సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# వీధి కుక్కల వివాదంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**ఢిల్లీ:** దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్క ల దాడులు, కుక్క కాటు సంఘటనలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు (గురువారం) మరోసారి విచారించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. వీధి కుక్కల బెడదపై చర్చ జరుగుతున్న సమయంలో ధర్మాసనం స్పందిస్తూ..



'కుక్కలతో ఇన్ని బాధలు ఉన్నప్పుడు వాటిని ఎందుకు పెంచుకుంటున్నారు?. వాటి బదులు పిల్లులను పెంచుకోండి. కనీసం అవి ఎవరిపై దాడి చేయవు కదా' అని చమత్కరించింది. ఇంట్లో ఎలుకలను నియంత్రించడంలో పిల్లులు సహాయపడతాయని కోర్టు పేర్కొంది. వీధి కుక్కలకు ఆహారం పెట్టే వాళ్లు.. వాటి వల్ల ప్రమాదాలు ఎదుర్కొంటున్న సాధారణ ప్రజల మధ్య జరుగుతున్న వాదనలను వింటున్న సందర్భంలో ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కుక్కల మూడ్ ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. అవి ఎప్పుడు దాడి చేస్తాయో ఎవరూ ఊహించలేరని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. కుక్క కాటు బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. రేబీస్ వల్ల ప్రాణాలకు ముప్పు ఉందని కోర్టు అభిప్రాయపడింది. వీధి కుక్కలపై ప్రేమ ఉండొచ్చు.. కానీ వాటి వల్ల మనుషులకు ప్రమాదం ఉండకూడదు స్పష్టం చేసింది.కుక్కలు భయపడే మనిషి వాసనను పసిగట్టగలవు, ఆ విషయాన్ని గ్రహించినప్పుడు వాళ్లపై దాడి చేస్తుంది. ఇది వ్యక్తిగత అనుభవం నుంచి మాట్లాడుతున్నామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వీధి కుక్కల నుంచి ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు, ఆసుపత్రులకు వచ్చే రోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని కోర్టు పేర్కొంది. పాఠశాలలు, కోర్టు ప్రాంగణాలు, హాస్పిటల్స్, ఎక్కువగా జనసంచారం ఉన్న ప్రదేశాలను కుక్కలు లేని ప్రాంతంగా మార్చాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది.

# దేశంలోనే అత్యంత జాతీయవాద విశ్వవిద్యాలయం జేఎన్‌యూ

**ఢిల్లీ:** ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షాలకు వ్యతిరే కంగా జరిగిన నినాదాల వివాదంపై జేఎన్‌యూ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ శాంతిశ్రీ ధూళిపూడి స్పందించారు. యూనివర్సిటీలో పరిస్థితులు అదుపులోకి వచ్చాయని, ప్రస్తుతం ఎలాంటి నిరసనలు జరగడం లేదని పేర్కొన్నారు. అలాగే జేఎన్‌యూ దేశంలోనే అత్యంత జాతీయవాదం కలిగిన విశ్వ విద్యాలయమని ఆమె అభివర్ణించారు. వందేమాతర గేయాన్ని సైతం వర్సిటీలో ఆలపిస్తున్నామని పేర్కొన్నారు." పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. జేఎన్‌యూ దేశంలోనే అత్యున్నత జాతీయవాద వర్సిటీ. ఇక్కడ వందేమాతర గేయాన్ని ఆలపిస్తాం. అందులో ఎలాంటి వ్యతిరేకత లేదు. ఇతర సంస్థల్లో వందేమాతర గేయాన్ని ఆలపిస్తున్నారో లేదో మీరు చూడండి."




శాంతిశ్రీ ధూళిపూడి, జేఎన్‌యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ఇదిలా ఉండగ బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలపై జేఎన్‌యూ వీసీ శాంతిశ్రీ ధూళిపూడి విచారణ వ్యక్తం చేశారు. ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా వలసల అంశంపై ఆమె మాట్లాడుతూ చట్టబద్ధంగా భారత్‌కు వచ్చే వారి పట్ల తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కలిసిపోయేవారినే తాము స్వాగతిస్తామని చెప్పారు. 1947 నాటి మతపరమైన విభజనను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు."1947లో మనం మత ప్రాతిపదికన జరిగిన విభజనను చూశాం. అది ప్రపంచంలోనే అత్యంత హింసాత్మక విభజనల్లో ఒకటి. అందులో ఎంతమంది చనిపోయారో, ఎన్ని హత్యలు జరిగాయో మర్చిపోకూడదు. ఇక్కడ మెజారిటీగా మారి, ఇతరులను మైనారిటీలుగా మార్చాలనుకునే ఆలోచనా ధోరణిని అంగీకరించలేం. అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్? ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారో మనం చూస్తున్నాం. మనం కూడా అదే పని చేస్తున్నామా? ఒక సంపన్న దేశమే అలా భారత్ పరిస్థితిని ఊహించవచ్చు" – వీసీ శాంతిశ్రీ ధూళిపూడి

# స్టిస్ స్వామినాథన్‌ను విమర్శిస్తూ పుస్తకమా

**చెన్నై:** తిరుప్పరంకుంద్రంపై కార్తీక దీపం వెలిగించేందుకు అనుమతిస్తూ తీర్పునిచ్చిన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ కీర్తి ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా పుస్తకం ప్రచురించడంపై మద్రాస్ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం చెన్నైలో ప్రారంభం కానున్న పుస్తక ప్రదర్శనలో ఆ పుస్తకాన్ని పెట్టరాదని ఆదేశించింది. అంతేకాకుండా న్యాయమూర్తిపై విమర్శలు గుప్పిస్తూ ప్రచురించిన పుస్తకాన్ని తక్షణం



స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ పుస్తక ప్రచురణ సంస్థపై సుమోటోగా కేసు నమోదు చేసి, విచారణకు ఆదేశిం చింది. వేలూరుకు చెందిన నవీన్ ప్రసాద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌లో జస్టిస్ స్వామి నాథన్‌పై వ్యక్తిగత దూషణలు, విమర్శలతో ముద్రించిన పుస్తకాన్ని బుక్ ఎగ్జిబిషన్‌లో విక్రయిస్తే అది న్యాయవ్యవస్థలో జోక్యం చేసుకున్నట్లవుతుందని, కాబట్టి ఆ పుస్తకం అమ్మకాలపై నిషేధం విధించాలని కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎం శ్రీవాత్సవ, జస్టిస్ జి.అరుళ్‌మురుగన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం విచారణ జరిపి ఆదేశాలు ఇచ్చింది.

# 2025లో మహిళలు మెచ్చిన.. దేశంలోని బెస్ట్ సిటీ ఇదే

**న్యూఢిల్లీ:** గత ఏడాది మహిళలు మెచ్చిన దేశంలోని నగరాల్లో బెంగళూరు బెస్ట్ సిటీగా నిలిచింది. చెన్నై, పూణే, హైదరాబాద్, ముంబై తర్వాత స్థానాల్లో ఉన్నాయి. చెన్నైకి చెందిన వర్క్‌ప్లేస్ ఇంక్లూజన్ సంస్థ అవతార్ ఈ అంశంపై ఒక స్టడీ నిర్వహించింది. సామాజిక మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక ఇంక్లూజన్ ద్వారా మహిళలకు మద్దతు, అభివృద్ధికి ఏఏ నగరాలు అనుకూలంగా ఉన్నాయి అన్నది అధ్యయనం చేశారు. దేశంలోని 125 నగరాల్లో సర్వే చేశారు.కాగా, దక్షిణ, పశ్చిమ మెట్రో నగరాలు మహిళలు మెచ్చిన టాప్ లిస్ట్‌లో నిలిచాయి. 53.29 సిటీ ఇంక్లూజన్ స్కోర్ (సీఐఎస్)తో బెంగళూరు టాప్‌లో ఉన్నది. దీనితో పాటు చెన్నై (49.86), పూణే (46.27), హైదరాబాద్ (46.04), ముంబై (44.49) మెట్రో సిటీలు



మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. గురుగ్రామ్, కోల్‌కతా, అహ్మదాబాద్, తిరువనంతపురం, కోయంబత్తూర్ ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.మరోవైపు మహిళలకు భద్రత, ఆరోగ్యం, విద్య, జీవన సౌలభ్యం వంటి అంశాల ఆధారంగా సోషల్ ఇంక్లూజన్ స్కోర్ (ఎస్ఐఎస్), ఉద్యోగ అవకాశాలు, కార్పొరేట్ ఇంక్లూజన్ పద్ధతులు, నైపుణ్యం, మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యాన్ని ట్రాక్ చేసే ఇండస్ట్రియల్ ఇంక్లూజన్ స్కోర్ బలమైన భద్రతా వ్యవస్థలు, ప్రజా సేవలు, విద్య, ఆరోగ్య నచ్చిన అగ్ర నగరంగా చెన్నై నిలిచింది. పారిశ్రామిక పురోగతి, ఉద్యోగం, జీవన సౌలభ్యం, దీర్ఘకాలిక కెరీర్ వృద్ధికి అత్యంత స్థిరమైన నగరాల్లో బెంగళూరు ముందున్నది.మహిళల సామాజిక, పారిశ్రామిక సూచికల్లో సమతుల్యంగా పూణే, హైదరాబాద్ నగరాలు ఉన్నాయి. స్థిరమైన మహిళా శ్రామిక, శక్తి భాగస్వామ్యానికి బలమైన అవకాశాలను ఈ నగరాలు సూచిస్తున్నాయని ఈ స్టడీ రిపోర్ట్‌లో పేర్కొన్నారు.

శుక్రవారం,
జనవరి 09, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక




# ఆయనకు తలవంచి పాదాభివందనం చేస్తా



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సినిమాలతో కంటే వివాదాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచారు.. ఒకప్పుడు క్లాసిక్, ట్రెండ్ సెట్టర్ మూవీస్ తెరకెక్కించిన రామ్ గోపాల్ వర్మ.. ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించారు. దర్శకుడిగా ఒక వెలుగు వెలిగిన ఆర్జీవీ.. ఇప్పుడు అంతగా సక్సెస్ లు అందుకోలేకపోతున్నారు. ఆయన ఏం చేసినా అది ఓ పెద్ద వార్తే అవుతుంది. వివాదం లేకుండా వర్మ ఉండలేరు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సినిమాలతోనే కాదు తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలవడం అనేది వర్మకే సాధ్యం.. తాజాగా రామ్ గోపాల్ వర్మ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. రామ్ గోపాల్ వర్మ ఓ దర్శకుడి గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఆ డైరెక్టర్ కాళ్ల మీదపడి పాదాభివందనం చేస్తా అని అన్నారు వర్మ. ఇంతకూ ఆయన ఎవరో గురించి చెప్పారంటే..అతని వల్ల రూ. 20 లక్షల నష్టం.. ఆ జబర్దస్త్ కమెడియన్ నిజస్వరూపం బయటపెట్టిన షేకింగ్ శేషతాజాగా ఓ ఇంటర్వ్యూలో రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ.. లెజెండరీ దర్శకుడు కే.విశ్వనాథ్ గారి క్లాసిక్ చిత్రం శంకరాభరణం తనపై, తన కెరీర్‌పై చూపిన అద్భుతమైన ప్రభావాన్ని పంచుకున్నారు. వేటగాడు, అడవి రాముడు, డ్రైవర్ రాముడు వంటి కమర్షియల్ చిత్రాలు ఆధిపత్యం చెలాయించే సమయంలో శంకరాభరణం విడుదలైందని, అది సంప్రదాయబద్ధమైన సంగీతంతో, శంకరశాస్త్రి, మంజు భార్గవి వంటి పాత్రలతో ప్రేక్షకులందరినీ, ముఖ్యంగా తనలాంటి విద్యార్థులను అబ్బురపరిచిందని ఆయన వివరించారు. ఆ చిత్రం కేవలం ఒక కళాఖండం కాదని, సంప్రదాయానికి, భారతీయ సంస్కృతికి ఒక ప్రత్యక్ష నిదర్శనమని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఆచారానికి మరో పేరేంటి అంటే శంకరాభరణం" అని ఆయన పేర్కొన్నారు.శంకరాభరణం చిత్రంలోని ఒక దృశ్యం రామ్ గోపాల్ వర్మకు చాలా ఇష్టమని. వెలుగులో ఉన్న ఒక గొప్ప వ్యక్తి, పాశ్చాత్య సంగీత ప్రభావంతో తన మార్గాన్ని కోల్పోయినప్పుడు, ఒక శిష్యురాలు తనను తిరిగి వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది. ఈ సన్నివేశాన్ని వర్ణించే క్రమంలో, పాశ్చాత్య సంగీతపు తుఫానుకు రెపరెపలాడుతున్న సత్ సాంప్రదాయ భారతీయ సంగీత జ్యోతిని కాపాడటానికి తన చేతులు అడ్డుపెట్టిన ఆ మహా మనిషికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని వర్మ ఒక కవితాత్మకంగా చెప్పుకొచ్చారు.

# విజయ్ సినిమాని సడెన్‌గా ఇలా వాయిదా వేశారేంటి




కోలీవుడ్ స్టార్ విజయ్ నటించిన తాజా చిత్రం 'జన నాయగన్' విడుదలకు ముందు అనూహ్యంగా అడ్డంకులు ఎదుర్కొంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావించారు. అయితే సెన్సార్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో విడుదలపై అనిశ్చితి నెలకొంది. విడుదలకు మరికొన్ని గంటలే మిగిలి ఉన్న సమయంలోనే సినిమాను వాయిదా వేస్తున్నట్లు నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, త్వరలోనే కొత్త విడుదల తేదీని వెల్లడిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు సంస్థ విడుదల చేసిన ప్రకటనలో అభిమానులు, ప్రేక్షకులు చూపుతున్న ప్రేమ, ఉత్సాహం తమకు ఎంతో విలువైనదని పేర్కొంటూ, కొంత ఓపికతో వేచి ఉండాలని విజ్ఞప్తి చేసింది.'జన నాయగన్' విజయ్ కెరీర్‌లో చివరి చిత్రంగా ప్రచారం పొందుతున్న నేపథ్యంలో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సెన్సార్ సర్టిఫికెట్ విషయంలో సమస్యలు తలెత్తడం మేకర్స్‌కు తలనొప్పిగా మారింది. గత ఏడాది డిసెంబరులో ఈ సినిమాను సెన్సార్‌కు పంపినప్పుడు, కొన్ని సన్నివేశాలు మరియు డైలాగ్స్‌పై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. కొన్ని సీన్స్ తొలగించాలని, మరికొన్ని డైలాగ్స్‌ను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు సూచించినట్లు సమాచారం. సూచనల మేరకు మార్పులు చేసిన అనంతరం మళ్లీ సినిమాను సెన్సార్‌కు సమర్పించినప్పటికీ, బోర్డు నుంచి స్పష్టమైన స్పందన రాకపోవడంతో పరిస్థితి మరింత సంక్లిష్టమైంది.ఈ నేపథ్యంలో కేవీఎన్ ప్రొడక్షన్స్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. సెన్సార్ జాప్యంపై అత్యవసర పిటిషన్ దాఖలు చేసి, విడుదలకు అనుమతి ఇవ్వాలంటూ కోరింది. బుధవారం ఈ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు జరిగాయి. సెన్సార్ బోర్డు తరఫున సొలిసిటర్ జనరల్, నిర్మాణ సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది పరాశరన్ వాదనలు వినిపించారు. ఇరు పక్షల వాదనలు విన్న జస్టిస్ ఆశా తీర్పును రిజర్వ్ చేస్తూ, జనవరి 9 ఉదయం నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు. కోర్టు తీర్పు వెలువడేలోపు స్పష్టత లేకపోవడంతో, సినిమా విడుదలను తాత్కాలికంగా వాయిదా వేయాల్సి వచ్చిందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లోనూ ఒకేసారి విడుదల కావాల్సిన 'జన నాయగన్' ప్రస్తుతం పోస్ట్‌పోన్ అయింది. హైకోర్టు తీర్పు వచ్చిన అనంతరం పరిస్థితిని బట్టి కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశముందని మేకర్స్ సూచిస్తున్నారు.

# వచ్చేది ఎంటర్‌టైన్మెంట్ సంక్రాంతి




'ఈసారి పండక్కి సరదా సరదాగా గోలచేద్దాం. మాతో పాటు వస్తున్న సినిమాలన్నీ వినోదాన్ని పంచేవే కావడం విశేషం. ఈ పండుగ ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ సంక్రాంతి అవుతుందని నా ప్రగాఢ నమ్మకం' అని అగ్ర హీరో రవితేజ అన్నారు. ఆయన కథనాయకుడిగా రూపొందిన 'భర్తమహాశయులకు విజ్ఞప్తి' చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 13న విడుదల కానున్నది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రవితేజ మాట్లాడారు.ఈ సినిమాలో భాగం కావడం పట్ల కథనాయికలు అషిక రంగనాథ్, డింపుల్ హయాతి ఆనందం వెలిబుచ్చారు. ఇది ఆద్యంతం వినోదాన్ని పంచే కుటుంబకథచిత్రమని దర్శకుడు కిశోర్ తిరుమల తెలిపారు. ఇంకా నిర్మాత సుధాకర్ చెరుకూరి కూడా మాట్లాడారు. ఇక ట్రైలర్ విషయానికొస్తే.. ఇదొక ఫ్యామిలీ ఫన్ రైడ్ అని తెలుస్తున్నది.ఫారిన్ టూర్‌లో అషికా రంగనాథ్‌ను రవితేజ కలవడం, ప్రేమ కలగడం, డింపుల్ హయాతితో కూడిన అతని వైవాహిక జీవితంలో ఊహించని మార్పులు సంభవించడం ఈ ట్రైలర్‌లో ఆసక్తిరేకెత్తిస్తున్న అంశాలు. ఇద్దరు స్త్రీలు, రెండు విభిన్నమైన ప్రశ్నల మధ్య నలిగిపోతున్న హీరో వినోదాత్మక భావోద్వేగ ప్రయాణం ఈ సినిమా అని ట్రైలర్ చెబుతున్నది. మొత్తంగా కామెడీ, డ్రామా, ఎమోషన్స్ కలబోతగా అనుబంధాల మధ్య సాగే గందరగోళంతో ఫ్యామిలీ ఆడియన్స్‌కి నచ్చే చక్కటి వినోభరిత చిత్రంగా ఈ సినిమా ఉంటుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది.

# ప్రభాస్‌తో ఉన్న ఈ అమ్మాయి ఎవరో తెలుసా




ప్రభాస్ అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తోన్న చిత్రం ది రాజాసాబ్. మారుతి తెరకెక్కించిన ఈ ఫాంటసీ హారర్ థ్రిల్లర్ సంక్రాంతి పండగ కానుకగా జనవరి 09న ప్రేక్షకుల ముందుకు రానుంది. సలార్, కల్కి వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత వస్తోన్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టుగానే ది రాజాసాబ్ మూవీ నుంచి రిలీజైన సాంగ్స్, ట్రైలర్స్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ది రాజాసాబ్ ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్లు నటిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధి కుమార్ ప్రభాస్ తో రొమాన్స్ చేయనున్నారు. ఇదిలా ఉంటే 'ది రాజా సాబ్ణ విడుదలకు ముందు ప్రభాస్ ఇటీవల హైదరాబాద్‌లోని తన జూబ్లీ హిల్స్ నివాసంలో కొంత మంది అభిమానులను కలిశారు. అందులో శ్రీలేఖ అనే ఒక లేడీ ఫ్యాన్ కూడా ఉంది. ఈ సందర్భంగా ప్రభాస్ ఆమెను ఎలా ట్రీట్ చేశాడో వివరిస్తూ ఆ లేడీ ఫ్యాన్ సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఆమె పోస్ట్ ప్రకారం తనతో పాటు కలిసేందుకు అభిమానులందరినీ ప్రభాస్ ఎంతో సాదరంగా రిసీవ్ చేసుకున్నాడు. తనే స్వయంగా గేటు వద్దకు వచ్చి ఆహ్వానం పలికాడట.'జై బాలయ్య' అంటూ థియేటర్ దగ్గర రచ్చ చేసిన టాలీవుడ్ స్టార్ నటి 'ప్రభాస్ ని ఆయన ఇంట్లో కలవడం ఒక అభిమానిగా నాకు మర్చిపోలేని జ్ఞాపకం. ఆయన మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా మాట్లాడించాడు. నిజాయితీగా చెప్పాలంటే ఆయనే స్వయంగా గేటు దగ్గరకు వచ్చి మాకు స్వాగతం పలికాడు. ఆ తర్వాత వెంట పెట్టుకుని ఇంట్లోకి తీసుకెళ్లాడు. ప్రతి ఒక్కరి క్షమ సమాచారాలు అడిగి తెలుసుకున్నాడు. నిజంగా ప్రభాస్ చాలా డౌన్ టు ఎర్త్. నేను ఆయనకు ఒక భగవద్గీత పుస్తకం, ఆయన పెంపుడు జంతువుకు చిన్న బహుమతులు బహుమతిగా ఇచ్చాను. ఆయనను ఇంత దగ్గరగా కలవడం, ఆయనతో సమయం గడపడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఇంతకన్నా ఇంకేం కావాలి?' అంటూ తన ఆనందానికి అక్షర రూపమిచ్చిందీ లేడీ ఫ్యాన్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరలవుతోంది. ముఖ్యంగా ప్రభాస్ అభిమానులు ఈ వీడియోను బాగా వైరల్ చేస్తున్నారు.

# నాలుగు పదుల వయసులోనూ తగ్గని స్టార్ హీరోయిన్ క్రేజ్



సినీ పరిశ్రమలో ఏ నటికైనా విజయాలు ఉంటేనే గౌరవం దక్కుతుంది, అవకాశాలు కూడా ఉంటాయి. అయితే మూడు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కాపాడుకుంటూ వస్తున్న ఆ అందాల భామ, ఇప్పుడు కెరీర్‌అబశ్రీశ్రీలో ఒక క్లిష్టమైన దశను ఎదుర్కొంటోంది.నాలుగు పదుల వయసులోనూ తగ్గని స్టార్ హీరోయిన్ క్రేజ్.. ఆ రెండు సినిమాలపైనే ఆశలన్నీఒకప్పుడు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుని, ఆ తర్వాత కాస్త వెనకబడిన తరుణంలో 'పొన్నియిన్ సెల్వన్ణ రూపంలో అదృష్టం వరించి మళ్ళీ సెకండ్ ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించింది. అజిత్, విజయ్, కమల్ హాసన్ వంటి బడా స్టార్లతో అవకాశాలు అందుకున్నప్పటికీ, బాక్సాఫీస్ ఫలితాలు మాత్రం ఆమెకు నిరాశనే మిగులుస్తున్నాయి. ప్రస్తుతం ఈ పెళ్లి కాని ముద్దుగుమ్మ మార్కెట్ కాస్త డల్‌గా ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ స్టార్ హీరోయిన్ మరెవరో కాదు.. త్రిష కృష్ణన్. గత ఏడాది ఎదురుదెబ్బలు తగిలినా, 2026లో రాబోయే రెండు భారీ సినిమాలపైనే ఆమె ఆశలన్నీ పెట్టుకుంది.వరుస పరాజయాలు.త్రిష గత ఏడాది నటించిన సినిమాల్లో అజిత్‌తో కలిసి చేసిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మినహా మిగిలినవి ఏవీ పెద్దగా ఆకట్టుకోలేదు. ముఖ్యంగా భారీ అంచనాల మధ్య విడుదలైన అజిత్ 'విడాముయర్చి', అలాగే లోకనాయకుడు కమల్ హాసన్ తో కలిసి నటించిన 'థగ్ లైఫ్ణ బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమయ్యాయి. కథ ఎంపికలో త్రిష తీసుకున్న జాగ్రత్తలు ఫలితాలను ఇవ్వకపోవడంతో ఆమె కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ప్రస్తుతం కొత్తగా ఆమె అంగీకరించిన చిత్రాలు ఏవీ లేకపోవడం గమనార్హం. కేవలం గతంలో ఒప్పుకున్న ప్రాజెక్టులే ఇప్పుడు సెట్స్ మీద ఉన్నాయి.2026లో ఆ రెండు సినిమాలే..ప్రస్తుతం త్రిష చేతిలో ఉన్న చిత్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైనది మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తున్న 'విశ్వంభర'. ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకుని ప్రస్తుతం గ్రాఫిక్స్ పనులను జరుపుకుంటోంది. మార్చి నెలలో విడుదల కానున్న ఈ సోషియో ఫాంటసీ చిత్రం త్రిషకు తెలుగులో మళ్ళీ పునర్వైభవం తీసుకువస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు. దీనితో పాటు తమిళంలో సూర్యకు జంటగా నటించిన 'కరుప్పు' కూడా సమ్మర్ స్పెషల్‌గా రానుంది. ఈ రెండు భారీ చిత్రాలు హిట్ అయితేనే త్రిష మార్కెట్ మళ్ళీ పుంజుకుంటుంది.వెబ్ సిరీస్ వైపు.సినమాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో త్రిష ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ఒక వెబ్ సిరీస్‌లో నటిస్తున్నట్లు సమాచారం. అలాగే మరో రెండు కొత్త సినిమాల కోసం చర్చలు జరుగుతున్నాయి. 40 ఏళ్ల వయసు దాటిన తర్వాత కూడా అగ్ర హీరోల సరసన అవకాశాలు రావడం గొప్ప విషయమే అయినా, ఆ సినిమాలు విజయవంతం కావడం ఇప్పుడు ఆమె కెరీర్ మనుగడకు అత్యంత అవసరం.గత ఏడాది చేదు అనుభవాలను మిగిల్చినా, 2026లో రాబోయే చిత్రాలతో మళ్ళీ నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకోవాలని ఆమె పట్టుదలతో ఉంది. జయాపజయాలు ఎవరి చేతుల్లోనూ ఉండవనేది నిజం. త్రిష వంటి అనుభవజ్ఞురాలైన నటికి ఈ కష్టకాలం కేవలం తాత్కాలికమే కావచ్చు. 'విశ్వంభర'లోని తన నటనతో ఆమె మళ్ళీ ప్రేక్షకులను మెప్పిస్తుందో లేదో వేచి చూడాలి.

# గ్లోబల్ మూవీ ఫీల్‌ని అందిస్తుంది



హారర్ ఫాంటసీ జోనర్‌లో 'ది రాజాసాబ్' చిత్రాన్ని తెరకెక్కించాం. ప్రభాస్ క్యారెక్టర్ సరికొత్త పంథలో ఉంటుంది. అభిమానులు రెట్టింపు ఆనందాన్ని గుండెల్లో నింపుకొని థియేటర్ నుంచి బయటికొస్తారు' అన్నారు మారుతి. ఆయన దర్శకత్వంలో ప్రభాస్ కథనాయకుడిగా నటించిన పాన్ ఇండియా చిత్రం 'ది రాజాసాబ్' ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకురానుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు.ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. చిత్ర నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ 'మూడేళ్ల క్రితం ఈ సినిమా జర్నీ మొదలైంది. మొదట హారర్ కామెడీ అనుకున్నాం. ఆ తర్వాత మరింత స్కేల్ పెంచి హారర్ ఫాంటసీగా మార్చాం. భారీ సెట్స్ నిర్మించాం. ఇప్పటివరకు ఇండియన్ సినిమాలో ఇంతటి భారీ స్థాయి హారర్ ఫాంటసీ మూవీ రాలేదు. సినిమాౖక్లైమాక్స్ ఘట్టాలు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ మూవీ ఫీల్‌ని అందిస్తాయి. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా 100కోట్ల వసూళ్లను అంచనా వేస్తున్నాం' అన్నారు.ఈ సినిమా కోసం దర్శకుడు మారుతి ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించారని, దానికి తగినట్లే బీజీఎం అందించానని, పాటలన్నీ సూపర్‌హిట్ అయ్యాయని సంగీత దర్శకుడు తమన్ పేర్కొన్నారు. ప్రీమియర్స్ పడిన తర్వాత ప్రతీ ఒక్కరు ప్రభాస్ పర్‌ఫార్మెన్స్, మారుతి టేకింగ్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మేకింగ్ గురించే మాట్లాకుంటారని, అడ్వాన్స్ బుకింగ్ చూస్తుంటే గూజ్‌బంప్స్ వస్తున్నాయని క్రియేటివ్ ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర కథనాయికలు నిధి అగర్వాల్, రిద్ధికుమార్ కూడా మాట్లాడారు.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com